www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -237 శనివారం 9 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తాం !

## బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం...: రేవంత్ రెడ్డి సవాల్



- ప్రజలు గెలిపించారు..
- మంచి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్న సీఎం
- ఎవరో గెలిపిస్తే కుర్చీలో ● కూర్చోలేదు...

ప్రజలు గెలిపిస్తే అధికారంలోకి వచ్చామని వ్యాఖ్య

- బిడ్డ జైలుకు వెళితే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని వ్యాఖ్య
- మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం
- సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు
- సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు



**మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం**

యాదాద్రి భువనగిరి, నవంబర్ 8(ప్రజావినికిడి: మూసీ పునరుజ్జీవం చేస్తుంటే బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బుల్డోజర్‌కు అడ్డుపడతామని కొంతమంది చెబుతున్నారని... అలా వచ్చేవారు ఎవరో ముందుకు రావాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుల్డోజర్ ఎక్కిస్తామని.. ఆయనతోనే తొక్కిస్తామని... ఎవరు వస్తారో రావాలన్నారు.ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు

మిగతా 2లో.

# నీ మూసీ దాహానికి ఆగం..ఆగం

- మోకాలికి దెబ్బ తగిలితే..
- బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 8(ప్రజావినికిడి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో.



# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

2లో.



# రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

: వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్

చంద్రచూడ్‌కు ఈరోజే చివరి పనిదినం

ఘనంగా వీడ్కోలు పలికిన సుప్రీం ధర్మాసనం

2లో.





# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో.



# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

## కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 8(ప్రజావినికిడి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్



బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు.

# స్కిల్ యూనివర్శిటీకి భూమి పూజ

రంగారెడ్డి జిల్లా, కం దుకూరు మండలం, మీర్‌ఖాన్‌పేట్ పరిధిలోని 57ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించే భ వనానికి ఎంఇఐఎల్ డైరెక్టర్ రవి పి రెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శివకుమార్

2లో.



# ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తాం !

(మొదటి పేజి తరువాయి)
. తమను ప్రజలే గెలిపించారని... కాబట్టి ఈ ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎవరో ఇస్తే మేం కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే ఈ పదవిలోకి వచ్చామన్నారు.బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందినీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని... మరి నల్గొండలో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంత దుఃఖం రావాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు బిల్లా-రంగాల వైపు ఉంటారా? ప్రజల కోసం పని చేస్తున్న తమవైపు ఉంటారా? చర్చ చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలను దోచుకోవడమే తెలుసునని ఆరోపించారు.
2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు లక్షలాదిమందితో పాదయాత్ర చేస్తానని ప్రతిపక్షాలు కలిసి రావాలని సవాల్ చేశారు. వాడపల్లి నుంచి పాదయాత్ర చేయాలన్న హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సీఎం అన్నారు. అందుకే జనవరి మొదటివారంలో తాను చేసే యాత్రకు బిల్లా, రంగాలు రావాలన్నారు.మూసీ ప్రక్షాళన వద్దంటే ప్రజలు వారి నడుంకు రాయి కట్టి నీటిలో ముంచుతారని మండిపడ్డారు. జనవరి మొదటి వారంలో యాత్రకు సిద్ధంగా ఉండాలని హరీశ్ రావు సహా విపక్షాలకు సూచించారు. నేటి యాత్ర ట్రైలర్ మాత్రమేనని... అసలు సినిమా జనవరిలో ఉందన్నారు. నదులను అనుసంధానం చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు



కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.
మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్
సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన**

**- తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ**

**- విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నవంబర్ 8(ప్రజావినికిడి:
నేలకొండపల్లిలోవిద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు, భోజనం, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు తెలిపుతూ, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పాఠశాల/కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ, మంత్రి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలైన తమ దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

**: వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్**



న్యూఢిల్లీ, నవంబర్ 8(ప్రజావినికిడి:
రేపటి నుంచి తాను సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం... అయితే తాను వృత్తిపరంగా మాత్రం చాలా సంతృప్తి చెందానని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ఆయనకు సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు ఘనంగా వీడ్కోలు పలికింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్‌కు ఈరోజు చివరి పనిదినం. ఆయన నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులైన విషయం తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గతంలోనే వెల్లడించారు. 2025 మే 13 వరకు సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగుతారు.

# నీ మూసీ దాహానికి ఆగం..ఆగం

(మొదటి పేజి తరువాయి)
నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు.
అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు.“మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

# ఇక యాదాద్రి కాదు..యాదగిరి గుట్టనే



యాదగిరిగుట్ట, నవంబర్ 8(ప్రజావినికిడి:
ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# స్కిల్ యూనివర్శిటీకి భూమి పూజ




కందుకూరు:నవంబర్ 8(ప్రజావినికిడి:
రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీకి ఎంఇఐఎల్ సంస్థ (మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ లిమిటెడ్) ప్రతినిధులు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా, కం దుకూరు మండలం, మీర్‌ఖాన్‌పేట్ పరిధిలోని 57ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించే భ వనానికి ఎంఇఐఎల్ డైరెక్టర్ రవి పి రెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శివకుమార్ స్థానిక అధికారులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, ఎంఇఐఎల్ డిపిఎ కృష్ణారెడ్డి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం జరిగిందని అన్నారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవం నాటికి తొలిదశ భవనాల నిర్మాణం పూర్తిచేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ భవనం అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యావరణహితంగా నిర్మాణానికి రూపకల్పన చేశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సిఎం రేవంత్ రెడ్డి ఆగస్టులో భూమి పూజ చేశారని తెలిపారు. యూనివర్సిటీ భవనాల డిజైన్లు ఖరారు కావడంతో పనులు చకాచకా నిర్వహించేందుకు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ యూనివర్సిటీ నిర్మాణం వలన విద్యార్థులకు అధునాతన బోధన సౌకర్యాలతోపాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడానికి క్యాంపస్, అకడమిక్ భవనాలు, వర్క్‌షాప్‌ల నిర్మాణం జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఐఎల్ సంస్థ సభ్యులు, స్కిల్ యూనివర్సిటీ అధికారులు, స్థానిక జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 9 నవంబర్ 2024

## కోటి దీపోత్సవంను విజయవంతం చేసిన భక్తులందరికి ధన్యవాదములు



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
పవిత్ర కార్తీకమాసంను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కైలాష్ హిల్స్ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 వ తేది వరకు వేద పండితుల మంత్రోచ్చారణలు, పీఠాదిపతులు ప్రవచనాలు,నిత్య హెూమాలు,సకల దేవ, దేవుతుల కల్యాణలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ సందర్బంగా కార్యక్రమ నిర్వాహకులు నందు స్వామి మాట్లాడుతూ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత ఐదు రోజులుగా ఎక్కడ కనివినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు,అధిరత మహారత్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న భక్తులకు, దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించిన స్థల ధాత పగిడి అంజిరెడ్డికి, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి,ప్రతి ఒక్కరికి సకల దేవుళ్ళ, దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడు భక్తులపై ఉండాలని ఆయన ఈ సందర్బంగా భగవంతుడిని వేడుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ శర్మ,శివారెడ్డి, సాయిరాం,జీవనిగే రవితేజ శర్మ,చాతం లలిత్ రాజ్,మోహన్ స్వామి,పవన్ శర్మ, రంజిత్ శర్మ, చంద్రిక, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగానాయకులు కార్యకర్తలతో కలసి జన్మదిన వేడుకలు జరిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్,డా.అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్లు పాల కృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,బేకు శ్రీనివాస్,గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్,గణేష్,పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,పద్మ రావు మరియు , మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు..

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్,బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుమస్తా మధుసూదన్, తోకల శ్రీను,లాల్ మహమ్మద్,షాకీర్ , చోటు, తోఫిక్, అరుణ్ కుమార్,శంకర్,రమేష్ మంజూల్కర్,కిషోరి, దేవి,రవి గుప్తా, రామిరెడ్డి,రంగనాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ గౌతమ్ రాయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు పంపిణీ..

### కార్యకర్తలకు సీట్లు తినిపించిన ఎమ్మెల్యే శంకర్..







ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు తదితరులు క్యాంపు కార్యాలయం వద్ద రేవంత్ రెడ్డి బర్త్ డే కు సంబంధించిన కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్వయంగా స్వీట్లు పంపిణీ చేశారు. మీడియా ప్రతినిధులకు కార్యకర్తలకు స్వయంగా స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయుధారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా అందరూ ఆశించారు.

# రాజీవ్ గృహకల్పలో నూతన ఐఎన్ టియుసి మహిళ విభాగం కార్యాలయం ప్రారంభం..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గృహ కల్పలో ఏర్పాటు చేసుకున్న నూతన ఐఎన్ టియుసి మహిళ విభాగం కార్యాలయన్ని ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాఎఎ అంబటి కృష్ణమూర్తి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కార్మికులను ఉద్దేశిస్తూ పారిశ్రామిక వాడలో సంస్థలో కార్మికులకు ఎటువంటి ఆపదలు ఎదురుకున్న ప్రతి ఒక్క సంస్థలో కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ మినిమమ్ వేజ్ జీతం వారికి చెల్లించకపోతే ఐఎన్టియు సి కార్మికుల పక్షాన ఎల్లవేళలా తోడుంటారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఐఎన్టియుసిఅధ్యక్షులు గుంజ శ్రీనివాస్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సతీష్ బాబు,



జాయింట్ సెక్రటరీ బి.లలిత, రాష్ట్ర ఐఎన్టియుసి మహిళ అధ్యక్షురాలు జ్యోతి చౌదరి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ఐఎన్టియుసి అధ్యక్షులు అనిల్ రెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి సుజాత యాదవ్, కొంపల్లి మున్సిపాలిటీ ఐఎన్టియుసి అధ్యక్షురాలు కె.లలిత, బాచుపల్లి మండలం అధ్యక్షులు రాధ,127 డివిజన్ అధ్యక్షురాలు మహాలక్ష్మి,జనరల్ సెక్రటరీ రజియా



సుల్తానా,131డివిజన్ మహిళ ఐఎన్టియుసి అధ్యక్షురాలు కె .మమత,దుండిగల్ మున్సిపాలిటీ ఐ ఎన్టియు సిఅధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ అప్పారావు, దుండిగల్ మున్సిపాలిటీ ఐఎన్టియుసి మహిళ ఉపాధ్యక్షురాలు సుల్తానా,ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,పద్మ రావు,సామ్రాజ్యలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రోల్స్ పై జిహెచ్ఎంసిలో సమావేశం..

ప్రజావినికిడి,(అంబర్ పేట్) :



జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయంలో ఎలక్ట్రోల్స్ పైన అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ ఎన్నికల అబ్జర్వర్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి మహమ్మద్ నజీర్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ నలిని పద్మావతి విచ్చేసి డ్రాఫ్ట్ లిస్ట్ విడుదల విషయాన్ని నవంబర్ 28 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ చేసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 9,10 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పోలింగ్ బూత్లలో బిఎల్వోలు కూర్చుంటారని కొత్త ఓటర్స్ నమోదుగానీ, ఏమైనా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ తెలియ పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి బిజెపి వైపు నుండి మర్రి శశిధర్ రెడ్డి,ఏడెల్లి అజయ్ కుమార్, కొల్లూరు పవన్ కుమార్ వివిధ అసెంబ్లీ ఈఆర్వోలు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ జన్మదినం సందర్భంగా అన్నదానం..

ప్రజావినికిడి, (నాంపల్లి):




రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాప అధ్యక్షుడు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యములో ఎంఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణములో కేక్ కట్ చేసి సుమారు వెయ్యి మంది రోగులకు వారి సహాయకులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆకాక్షించారు. ముఖ్య మంత్రి పేరిట అన్నదానం చేసి పేదల కడుపు ఒక పూట నింపినందుకు సంతోష%శీ%గా ఉందన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఎంఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి సంచాలకులు శ్రీనివాసులు విచ్చేశారు. ఈ కార్యక్రమ%శీ%లో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, సహాధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గం ఖాలెద్ అహ్మద్,వైదిక్ శస్త్ర, మొఖీమ్,శ్రీధర్, యూనిట్ సభ్యులు శివ కుమార్,చంద్ర శేఖర్,ఏపిఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, ఉస్మాన్ అలీ,ఉస్మాని, రామ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న భూకబ్జాలను అరికట్టండి..

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో బ్లాక్ నంబర్ 12,24,32 ల వద్ద గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వెంటనే ప్రభుత్వ భూములను కాపాడాలని నేడు సిపిఐ నాయకత్వం కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారి రెహమాన్ కి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవగృహకల్ప పక్కన ప్రభుత్వ భూమి ఉందని దానిపై నేడు కబ్జాదరుల కన్నుపడిందని,బ్లాక్ నంబర్ 24,32,12 ల పక్కన ఉన్న ప్రభుత్వభూమిలో గతంలోనిర్మాణాలుచేపడితేఅధికారులుకూల్చివేశారని,నేడు మళ్ళీ తిరిగి కబ్జాలకు గురయిందని,తప్పుడు పత్రాలు సృష్టించి సుమారు 30 లక్షలకు అమ్మినట్టు ప్రచారం జరిగుతున్నదని కావున వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయం పై అనేక పత్రికలో కూడా కథనాలు వచ్చాయని అన్నారు. అలాగే ప్రభుత్వ సూచికలైన లేకపోతే ప్రజలకు ఉపయోగపడే విదంగా అంగన్వాడీ సెంటర్ లేక వ్యాయమ శాల,లేదా గ్రంథాలయం లాంటి వాటి కోసం కేటాయించాలని కోరారు. లేని పక్షంలో హైడ్రా కు కూడా కంప్లైంట్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం,కార్యవర్గ సభ్యులు హరినాథ్,సిపిఐ నాయకులు సామెల్,రవి, రాములు,యాదగిరి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లింగోజిగూడ డివిజన్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):శుక్రవారం రోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా లింగోజిగూడ డివిజన్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం హెడ్ మాస్టర్ రాజశేఖర్ అలాగే డివిజన్ నాయకులు సత్యనారాయణ గౌడ్, వెంకట్ రెడ్డి,మల్లికార్జున, ప్రవీణ్ రెడ్డి,షౌకత్, జాఫర్,సుదీర్ రెడ్డి,షబ్బీర్,కిరణ్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అధ్యక్షునిగా మంద భిక్షపతి యాదవ్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షునిగా ఎన్నికైన మంద భిక్షపతి యాదవ్ ను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వారి క్యాంప్ కార్యాలయం వద్ద శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే దివ్యాంగులకు పింఛన్ లను పెంచుతామని హామీనిచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు పెన్షన్ ల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3వ తేదీన ఉండటంతో అప్పటి వరకైనా దివ్యాంగులకు పెన్షన్ లను పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై లారీ టైర్ బ్లాస్ట్ అవ్వటంతో లారీ పల్టీ..

**మితిమీరిన వేగం, ఓవర్ లోడే ప్రమాదానికి కారణం..**

**రోడ్డు పై అడ్డంగా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్..**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 8,రంగారెడ్డి జిల్లా,గండిపేట మండలం పరిధిలోని నార్సింగ్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం జరిగింది. ఓవర్ లోడ్ తో వెళ్తున్న రోబో సాండ్ లారీ టైర్ బ్లాస్ట్ కావడంతో బోల్తా కొట్టింది.ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం తెల్లవారుజామున నార్సింగి పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది.ఓవర్ లోడుతో మితిమీరిన వేగంతో వెళ్తుండగా టైర్ బ్లాస్ట్ అవ్వటంతో లారీ పల్టీ కొట్టినట్లు తెలుస్తోంది.అప్ప జంక్షన్ నుండి కోకాపేట్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.పల్టీ కొట్టిన లారీ రోడ్డుపై అడ్డంగా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.రంగంలోకి దిగిన ట్రాఫిక్ సిబ్బంది భారీ క్రేన్ ల సాయంతో లారీని తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.మితిమీరిన వేగం,ఓవర్ లోడే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.

# నిత్య జన గణ మన కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం





ప్రజావినికిడి, (హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వందే ప్రజ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లకుంటలోని నిత్య జనగణమన వేదికపై గురువారం శుక్రవారం ముఖ్యమంత్రి జన్మదినోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ,కేక్ కటింగ్,రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంబర్పేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.పి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఎగరవేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆయన సతీమణి ఉషశ్రీ దంపతులు,రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజుకు గుర్తుగా ఐదున్నర కేజీల కేకు కట్ చేసి జన్మదినోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మురళీకృష్ణ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. దానికిగాను సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ సత్వర అభివృద్ధి కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. అందుకే,ప్రజలు ముఖ్యమంత్రికి జేజేలు పలుకుతున్నారని అన్నారు.ఇక్కడ జర్నలిస్టులు,ప్రజలు జరుపుకుంటున్న ఈ జన్మ దినోత్సవాలే దానికి నిదర్శనం అన్నారు.ఆ తర్వాత జర్నలిస్టులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శ్రీకాంత్ గౌడ్ దంపతులతో పాటు కార్యక్రమానికి హాజరైన ఖైరతాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి తొలుపు నూరి కృష్ణ గౌడ్,నల్లకుంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిహెచ్ మురళీకృష్ణ,గోల్నాక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్మోహన్,కత్తుల సుదర్శన్, తదితరులను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.వందే ప్రజా సంస్థకు చెందిన ఎన్.మధు,ఎంకే శ్రీనివాస్,ఉపేంద్ర ప్రసాద్ దుబె,డిఎన్ రావు,భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంతి కట్ట మైసమ్మ దేవాలయంలో త్రిశూలం ధ్వంసం...





**ప్రజావినికిడి, (శంషాబాద్): నవంబర్ 8,**

రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్ధాంతి వద్ద ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం ముందు ఉన్న త్రిశూలాన్ని ఓ వ్యక్తి కాలితో తన్ని ధ్వంసం చేశాడు.దీంతో అక్కడే ఉన్న దేవాలయ సిబ్బంది,భక్తులు, స్థానికులు అతన్ని చితకబాది పోలీసులకు అప్పగించారు.

# రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ అనుమతులను రద్దు చేయాలి..

**- కాలుష్యంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు..**



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 08,రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పరిధిలోని మై హోమ్ అవతార్,హాల్ మార్క్ విసినియాలో దాదాపు 15000 మంది జనాభా గల గృహ సముదాయాలకు అతి దగ్గరలో నెలకొల్పిన బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్ కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం ఆర్డిసి కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయమై స్థానికులు ఏక మొత్తంగా కండిస్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పునరుద్ధరణ ఫలితంగా చిన్న పిల్లలు,వయసు మళ్ళిన వృద్ధులు నానా రకాల ఇబ్బందులకు గురవు తున్నారని, అనారోగ్యాల పాలౌతున్నారని,భారీ వాహనాల రాక పోకల దృష్ట్యా ఉన్న రహదారి కాస్తా పూర్తిగా దెబ్బ తినడం వలన ప్రస్తుతం పాఠశాల వాహనాలు సైతం తిరుగ లేక పిల్లలు పెద్దలు అందరూ నరక యాతన పడుతున్న విషయమై కాలుష్య నియంత్రణ మండలి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు పిర్యాదు చేయడ మైనదని అట్టి విషయమై నిపుణుల కమిటీ పిర్యాదును స్వీకరించి సమస్య పరిష్కార నిమిత్తమై ఇరుపక్షల వాదనలను విని తొందరలో మార్గదర్శకాలను తెలుపతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌతం కృష్ణ, గోపాలరావు, సుబ్బారెడ్డి, నారాయణ,రవి, అప్పారావు,నాగరాజు, హనుమంతప్ప, సుధాకర్,సురేందర్, రెడ్డి సురేష్,రజ్వాని, ప్రతాప్,రామ్,స్వామి, దినేష్,మనోహర్, అభిషేక్ రెడ్డి, వెంకట్, నిరంజన్,రవి కాంత్ రెడ్డి,సంతోష్,రాధిక, శ్రీకాంథ్,మణికంఠ, శేఖర్ తది తరులు పాల్గొన్నగా వారికి తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున సీతారాం ధూళిపాళ్ల,అందె లక్ష్మణ్ రావు,షేక్ ఆరీఫ్ మొహమ్మద్, బొమ్ము ఉపెంద్రనాద్ రెడ్డి,కుంభగళ్ళ ధనరాజ్,సంగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పరిపాలనలో హిందువులకు రక్షణ లేదా...

**రాష్ట్రంలో వరుసగా దేవాలయల పై దాడులు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**హిందూ దేవలయాలపై దాడులు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే**

**శంషాబాద్ లో ధ్వంసమైన ఆలయాన్ని సందర్శించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**





ప్రజావినికిడి, (శంషాబాద్): నవంబర్ 8, హిందువులకు రక్షణ లేదా అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలో ఇటీవల నవగ్రహాలను ధ్వంసం చేసిన హనుమాన్ ఆలయాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. అక్కడ జరిగిన తీరుని స్వయంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా దేవాలయల పై దాడులు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 80 శాతం ఉన్న హిందువుల ఓట్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు.దాడులు చేసిన వారికి మతిస్థిమితం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం కబుర్లు చెబుతూ కాలం గడుపుతుంది.వారికి హిందూ దేవాలయాలే కనిపిస్తున్నాయా ఇతర ప్రార్థన మందిరాలు కనిపించడం లేదా ? అని అన్నారు. దేవలయాలపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని ఆందోళన చేస్తున్న హిందువులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు ఇదెక్కడి రాజ్యాంగం అని బండి సంజయ్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వారు చల్లగా నిండు నూరేళ్లు జీవించాలి యాదగిరిగుట్ట కి వెళ్ళాడు మంచిదే కానీ అక్కడే ఓ మాట ముఖ్యమంత్రి దేవలయాలపై దాడులు చేస్తే కఠినంగా శిక్షిస్తాం అని చెప్పాల్సింది కానీ అలా చెప్పలేదని అన్నారు. రాష్ట్రంలో ఒక వర్గానికి కొమ్ము కాసే విధంగా పరిపాలనా కొనసాగుతుందని అన్నారు.ఇది మంచి పరిణామం కాదు హిందువుల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదా, హిందువులు తిరగబడే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. శంషాబాద్ ప్రజలు దేవాలయంపై దాడిని కండిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేసారు వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపాలని అన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం దేవలయాలపై కొత్త చట్టం చేయడానికి ఆలోచన చేస్తుందని అన్నారు.నగరంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో దేవలయాలపై దాడులు జరుగుతుంటే మంత్రులు ఒక్కరు కూడా మాట్లాడట్లేదు, అది కూడా ప్రజలు గేమనిస్తున్నారని అన్నారు.హైదరాబాద్ లో రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించింది గత ప్రభుత్వంలో హెూంమంత్రిగా పని చేసిన వ్యక్తి అని ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదు అన్నారు.రాష్ట్రంలో హిందూ దేవలయాలపై దాడులు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు.ఈ బిజెపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి నేత శ్రీకాంత్ గౌడ్ ని జిల్లా జైలు లో కలిసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

**రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ చైర్మన్ యాదయ్య..**

**సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ తదితరులు పరామర్శించారు..**





ప్రజావినికిడి,(మహబూబ్ నగర్): ఇండ్ల పట్టాల విషయం లో తప్పుడు పత్రాలు శ్రీకాంత్ గౌడ్ సృష్టించారని అంటున్నారు.కానీ ఏం ఆర్ ఓ రిపోర్ట్ లో ఆ విషయం ఉందా..? ఎవరో అనామకులు చెప్పారని ఆయనను అరెస్ట్ చేసారు..రేపు సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్తే అరెస్ట్ చేస్తారా..?

అధికారం ఎవరికి శాశ్వతం కాదు..స్థానిక ఎమ్మెల్యేఈ విషయం గుర్తించాలి.. శ్రీనివాస్ గౌడ్ కుటుంబం పై వేధింపులు నిలిపివేయాలి. అందుల వద్ద డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి లేదనే విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలి. కాంగ్రెస్ నాయకులు.. స్థానిక ఎంఎల్ఏ రాజకీయ కక్ష పూరిత రాజకీయాలకు తెరలేపారు.అధికార పార్టీ నాయకులు చెప్పినట్టు పోలీస్ అధికారులు పని చేస్తున్నారు. మేము అధికారంలోకి వస్తే చట్ట వ్యతిరేకంగా పని చేసిన అధికారులపై చర్యలు ఉంటాయి. వెల కోట్ల నిధులు తీసుకువచ్చి మహబూబ్ నగర్ ను శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి చేసారు.ఇప్పుడు ఉన్న స్థానిక ఎమ్మెల్యే కనీసం వందల కోట్లు తీసుకువచ్చి ఐన అభివృద్ధి చేయాలి.. ఇవేమి పట్టించుకోకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు.. కార్యకర్తల పై వేధింపులు.. కేసులు పెట్టేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 8ప్రజావినికిడి:
బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది మోహన్ రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని హైకోర్టుకు తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ విచారణకు అర్హమైనది కాదన్నారు. అనర్హత పిటిషన్లపై సభాపతి సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందే అన్నారు.ఈ సందర్భంగా పలు కోర్టుల తీర్పులను మోహన్ రావు ప్రస్తావించారు. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఎలిగంట్ బ్యూటీ సేలున్ ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(కొత్తపేట): చైతన్యపూరి డివిజన్ పరిధిలోని జెడ్.సి.ఆఫీస్ రహదారి నందు నూతనంగా నెలకొల్పిన ఎలిగంట్ బ్యూటీ సేలున్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కొత్తపేట కార్పొరేటర్ సాగర్ రెడ్డి,రాహుల్ గౌడ్,ఉదయ్,యసీన్,జోగు నగేష్,నిర్వాహకులు ప్రియాంక,సంతోష్ బొజ్జ,హరీష్,శేఖర్,వీరేశ్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కొంపల్లిలో త్రీయం కార్ కేర్ స్టూడియో ప్రారంభం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కొంపల్లి మున్సిపల్ పరిధి రష్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన త్రీయం కార్ కేర్ స్టూడియోను ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ,కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రీయంకార్ కేర్ నిర్వాహకులు వెంకటరామప్రసాద్ రావు,హర్షవర్ధన్ రావు,లలిత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబసభ్యులు, స్నేహితులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): యాదాద్రి : యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధిపై సీఎం ఇవాళ(శుక్రవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో అధికారులతో పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి చర్చించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడానికి కావాల్సిన చర్యలు చేపట్టాలని అన్నారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో భక్తులు కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం లేదని గుర్తుచేశారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు,ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా ఫుడ్ ఎస్ఎస్ డెన్ ఫాస్ట్ ఫుడ్ బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవం..






ప్రజావినికిడి,(కొత్తపేట): అల్కాపురి వాసవి కాలనీ రోడ్ నెంబర్ 1 లో ఫుడ్ ఎస్ఎస్ డెన్ ఫాస్ట్ ఫుడ్ బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగాటిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుగుంట్ల నరేష్,ప్రముఖ న్యాయవాది గుర్రం సుధాకర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. హొటల్ నిర్వాహకులుదుగుంట్ల శ్రీధర్ మాట్లాడుతూ,మా వద్ద నాన్ వెజ్ బిర్యానీలు వెజ్ బిర్యానీలు అన్ని రకములైన రుచికరమైన ఆహార పదార్థాలు లభిస్తాయాని సుచి శుభ్రతతో చేసి ప్రజలకు మంచి ఆహారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

# కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు: హరీశ్ రావు



హైదరాబాద్, నవంబర్ 8ప్రజావినికిడి: సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని... సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం దొనరగ బట్టము కట్టిన వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!' అంటూ పద్యాన్ని కూడా రాసుకొచ్చారు. ఇది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు.రేవంత్ రెడ్డి తప్పుమీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్నారని, ఆయన తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నీ పుట్టిన రోజు నాడు... తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదన్నారు. మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని... నీ వంకర బుద్ధి మారదని అన్నారు.నీలాగా చిల్లరగా మేం మాట్లాడలేమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. నీ దోపిడీని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మానుకొని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. నిరంకుశత్వాన్ని మానుకొని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలన్నారు.

# శ్రీ దివ్య రెడ్డి సారీ సెంటర్ ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(క్రొత్తపేట): అల్కాపురి వాసవి కాలనీ రోడ్ నెంబర్ 6 లో దివ్య రెడ్డి సారీ సెంటర్ ప్రారంభించారు. షాప్ నిర్వహకులుశ్రీ దివ్య రెడ్డి,ఇంద్ర రెడ్డి,మనసారెడ్డి బంధుమిత్రులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ,మా వద్ద మహిళలకు కావాల్సినటువంటి కంచి బనారస్ వర్క్ సారీస్ అన్ని రకములైన చీరలు లభిస్తాయని నిర్వాహకులు తెలియజేశారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులు కృషి చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 8ప్రజావినికిడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులు కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దిశా కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మైనారిటీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు అనేక రాష్ట్రాల్లో సరైన రీతిలో అమలు కావడం లేదని..అంగన్‌వాడీ స్కూళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్మాణానికి భూమి కొరత నెలకొందన్నారు. "నగరంలో మురికివాడలు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి. దిశా కమిటీ సమావేశంలో అనేక విషయాలపై చర్చించాం. ప్రతి మూడు నెలలకోసారి పథకాల అమలు, కార్యక్రమాలపై అధికారులంతా సమీక్షించుకోవాలి. తెలంగాణలో 70-80 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది. అయినా, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్లకు నిధుల కొరత వేధిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు నగర పరిసర ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలి. రాష్ట్రంలో స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ మూతబడే పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలి" అని కిషన్‌రెడ్డి సూచించారు.రేపటి నుంచి పంట కొనుగోలు కేంద్రాలను తెలంగాణ బీజేపీ సందర్శించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా వడ్లు, పత్తి కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు పరిశీలించనున్నాయి. 9, 11, 13 తేదీల్లో రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో పంట కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు పరిశిలించనున్నారు. రేపు(శనివారం) ఉమ్మడి నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ బృందాలు పర్యటించనున్నాయి. రేపు(శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి, సూర్యాపేటలో లక్ష్మణ్, ఆదిలాబాద్‌లో యేలేటి మహేశ్వర్ రెడ్డి బృందాలు.. 11న కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం జిల్లాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు సందర్శించనున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ బృందాలు కొనుగోలు కేంద్రాలను పరిశిలించనున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో డీకే అరుణ, వరంగల్ జిల్లాలో ఈటల రాజేందర్, మెదక్ రఘునందన్ రావు, ఖమ్మం కాటిపల్లి వెంకట రమణారెడ్డి బృందాలు పరిశీలించనున్నాయి. 13న నిజామాబాద్ జిల్లాలో పంట కొనుగోలు కేంద్రాలను ధర్మపురి అరవింద్ బృందాలు సందర్శించనున్నాయి.

# ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..





ప్రజావినికిడి,(బడంగ్పేట్):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ సమీపంలో చౌహన్ హాస్పిటల్లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మోమోగ్రామ్ సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద ప్రజలకి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సైబర్ మోసం.. కేటుగాళ్ల కొత్త ఎత్తుగడ



హైదరాబాద్, నవంబర్ 8ప్రజావినికిడి: తెలంగాణలో సరికొత్త సైబర్ ఫ్రాడ్ కు కేటుగాళ్లు తెరలేపారని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేను తమకు అనుకూలంగా మార్చుకున్నారని, ఈ సర్వే పేరుతో లింక్ లు పంపించి బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్నారని హెచ్చరించారు. కుటుంబ సర్వే పేరుతో మొబైల్ ఫోన్ కు ఎలాంటి లింక్ వచ్చినా ఓపెన్ చేయొద్దని సూచించారు. ఒకవేళ ఈ లింక్స్ నిజమే అనుకుని క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ము మొత్తం కాజేస్తారని చెప్పారు. దీంతో పాటు కుటుంబ సర్వే పేరుతో ఎలాంటి ఫోన్ కాల్ వచ్చినా స్పందించవద్దని సైబర్ పోలీసులు హెచ్చరించారు. సర్వే కోసం కాల్ చేశామని చెప్పి ఓటీపీ అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పొద్దన్నారు. ఈ నెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే కోసం అధికారులు, ప్రభుత్వ సిబ్బంది నేరుగా మీ ఇంటికే వస్తారని, వివరాలు నమోదు చేసుకుని వెళతారని సైబర్ పోలీసులు స్పష్టతనిచ్చారు. ఫోన్ ద్వారా, ఆన్ లైన్ లింక్ ల ద్వారా సర్వే చేయడంలేదని వివరించారు. ఈ సర్వే పేరుతో ఏదైనా లింక్ లు కానీ ఫోన్ కాల్ కానీ వస్తే స్పందించవద్దని సూచించారు. సైబర్ కేటుగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ముందుగానే ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.



# ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

# కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఎవరూ సపోర్టు చేయరు

## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్

నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఏదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఏదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.



# ప్రభాస్ - హొంబలే ఫిల్మ్స్.. సర్ ప్రైజ్ ఇచ్చారుగా

ఇండియన్ సినిమా చరిత్రలో మరో కీలక ఒప్పందం కుదిరింది. భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ముందున్న హొంబలే ఫిల్మ్స్, ఇండియన్ సూపర్ స్టార్ ప్రభాస్‌తో మూడు బిగ్ ప్రాజెక్టుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం పరిశ్రమలో ఎప్పుడూ చూడని రీతిలో హాట్ టాపిక్ గా మారింది. సలార్ 2 ఉండదనే ఊహాగానాలులకు ఎండ్ కార్డ్ పెట్టిన మేకర్స్ అఫీషియల్ గా క్లారిటీ ఇచ్చేశారు. సలార్ పార్ట్ 2 తో ప్రారంభమై, మరో రెండు భారీ ప్రాజెక్టులను వెంటవెంటనే పూర్తి చేసేలా ఈ ఒప్పందం కుదిరింది. దీనితో ప్రభాస్, హొంబలే ఫిల్మ్స్ ఇద్దరికీ ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రభాస్ ప్రస్తుతం సలార్ పార్ట్ 2, రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2 మరియు ఫౌజీ లాంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇండియన్ సినిమా పరిశ్రమలో అన్ని భాషల్లో కూడా స్టార్ స్టేటస్ కలిగిన హీరోలలో ప్రభాస్ టాప్ లో ఉండడమే కాకుండా, అన్ని భాషల్లో కూడా మంచి హిట్ సినిమాలు ఇవ్వగలిగిన ప్రత్యేకత అతనిది. ఈ విప్లవాత్మక ఒప్పందం అతని కెరీర్‌లో మరో మైల్ స్టోన్ అని చెప్పవచ్చు హొంబలే ఫిల్మ్స్ ఇప్పటికే కేజీఎఫ్, కాంతార, సలార్ 1 వంటి చిత్రాలతో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థగా పేరుపొందింది. ఇప్పుడు కేజీఎఫ్ 3, కాంతార 2 వంటి ప్రాజెక్టులతో పాటు, ప్రభాస్‌తో కుదిరిన మూడు చిత్రాల ఒప్పందంతో ఆ సంస్థ ఊహించని స్థాయిలో ముందుకు సాగుతోంది. హొంబలే నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ ఈ ప్రాజెక్టును గురించి మాట్లాడుతూ, "సరిహద్దులను దాటి, ప్రతి ప్రేక్షకుడిని మెప్పించే కథలు చెప్పడం మా లక్ష్యం. ప్రభాస్‌తో ఈ భాగస్వామ్యం తరం తరాల పాటు గుర్తుండిపోయే సినిమాలను సృష్టించడంలో మాకు తోడ్పడనుంది" అని చెప్పారు. ఈ కాంబినేషన్లో మొదలవుతున్న సలార్ పార్ట్ 2 చిత్రంతో ప్రభాస్, హొంబలే ఫిల్మ్స్ తమ అభిమానులను కొత్త దశలోకి తీసుకువెళ్లనున్నారు. సలార్ పార్ట్ 1తోనే భారీ విజయం సాధించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ప్రభాస్ తో మరో సినిమా ఏమిటనేది త్వరలోనే క్లారిటీ రానుంది. నీల్ దర్శకత్వంలో కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 వంటి చిత్రాలు ఏ స్థాయిలో సక్సెస్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక వాటితోనే హొంబలే ఫిల్మ్స్‌కు విపరీతమైన పేరు తెచ్చారు. ఇప్పుడు సలార్ 2తో ప్రేక్షకులకు మరో అద్భుతమైన అనుభవాన్ని అందించేందుకు సిద్ధమవుతున్నారు. హొంబలే ఫిల్మ్స్ అన్ని భాషల్లో హిట్ సినిమాలను అందించడంలో అగ్రగామిగా నిలిచింది. కేజీఎఫ్, కాంతార వంటి కన్నడ చిత్రాలు, సలార్ వంటి తెలుగు చిత్రాలు, రఘు తాత తమిళ్‌లో, ధూమం మలయాళంలో సక్సెస్ సాధించాయి.




# మట్కా.. అందరి ఫోకస్ వరుణ్ పైనే..

ఎన్ని బాక్సాఫీస్ హిట్స్ అందుకున్నా కూడా నటుడిగా ప్రూవ్ చేసుకునే అవకాశం అన్నీ కథల్లో ఉండదు. ఈ విషయం మెగా హీరో వరుణ్ తేజ్ కు బాగా తెలుసు. అందుకే కాంటెంట్ ఉన్న కథలు వచ్చినప్పుడు చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాడు. గతంలో గద్దల కొండ గణేష్ టైమ్ లో అతను నటించిన విధానం బాగా హైలెట్ అయ్యింది. ఆ తరువాత మాస్ కథలకు అనుకోకుండా దూరమైన వరుణ్ ఇప్పుడు మట్కా సినిమాతో ఫుల్ ట్రీట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. వరుణ్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో బిగ్ హిట్ అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. కరుణ కుమార్ దర్శకత్వంలో, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ – వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో భారీ స్థాయిలో తెరకెక్కిన "మట్కా" సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ట్రైలర్ మరియు టీజర్ విడుదలైన క్షణంలోనే సోషల్ మీడియాలో ట్రెండింగ్ టాపిక్‌గా మారాయి. ఇక వరుణ్ తేజ్ గత చిత్రాల్లో ఈ స్థాయిలో క్రేజ్ పొందిన చిత్రం మరొకటి లేదని చెప్పాలి. ముఖ్యంగా, వరుణ్ తేజ్ మట్కా వాసు క్యారెక్టర్ ఇందులో అనేక వయసుల్లో కనిపించబోతున్నట్లు ట్రైలర్‌లోని సన్నివేశాలు చూపించాయి. ఇందులో వివిధ వయసుల క్రమంలో వరుణ్ తన డబ్బింగ్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఒక పేద స్థాయి యువకునిగా ఉన్నప్పుడు ఎలా డబ్బింగ్ చెప్తే బావుంటుంది, ఆ తర్వాత అతను ఉన్నత స్థాయికి చేరుకునే ప్రాసెస్‌లో డబ్బింగ్ శబ్దం ఎలా ఉండాలి.. అనే పాయింట్స్ ను చాలా జాగ్రత్తగా డీల్ చేశారు. చివరగా, నగరాన్ని పాలించే స్థాయికి చేరుకున్న వృద్ధుడిగా కనిపించే సమయంలోనూ అతను తన డబ్బింగ్‌ను మరింత పర్యవేక్షిస్తూ మార్చుకోవడం జరిగిందట. కేవలం డబ్బింగ్‌లోనే కాదు, తన పాత్రకు తగిన విధంగా దుస్తులు, శరీర భాష, ముఖభావాలను సైతం వరుణ్ తేజ్ పూర్తి శ్రద్ధతో మార్చుకోవడం జరిగింది. ఒక పేద యువకునిగా కనిపించే సమయంలో మట్కా వాసు పాత్రలో వరుణ్ తన స్వరంలో స్వల్ప మార్పులు చేశారు. అలాగే, వ్యక్తిత్వం పెరుగుతూనే ఆ పాత్రకు తగ్గట్లు శరీర భాష, అభినయాన్ని కూడా తీర్చిదిద్దుతూ, ఆ పాత్రను సంపూర్ణంగా ప్రాణం పోశాడని అర్ధమవుతుంది. వివిధ వయసులలో నటించడం మాత్రమే కాకుండా, వాటి డబ్బింగ్‌కు కూడా విభిన్నమైన మాడ్యులేషన్స్ అవసరమవుతాయి. ఈ క్రియేటివిటీకి తగిన విధంగా వరుణ్ తేజ్ చేసిన కృషి ఇప్పుడు ఇండస్ట్రీలో అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఇండస్ట్రీలోని ప్రముఖులు కూడా అతని కష్టాన్ని చూసి "ఇది వరుణ్ తేజ్ కెరీర్‌లోనే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవుతుందని" అంటున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అతని అభినయం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ముఖ్యంగా, మట్కా వాసు పాత్రలో మూడు విభిన్న వయసుల భిన్నతను చూపించడం ద్వారా వరుణ్ తేజ్ తన నటనలో కొత్త గంభీరతను ఆవిష్కరించారు. ఇదే విషయం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ప్రేక్షకులు ఆ పాత్రలో వరుణ్ తేజ్ ఎలా మెరవబోతున్నాడో చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613